ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి

ఐక్యంగా కృషి చేయాలి



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మంలోని టీజీవో భవన్‌లో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించబడింది. జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి సమావేశానికి సంబంధించిన అంశాలను వివరించి, సంఘం భవిష్యత్ కార్యాచరణపై చర్చను కొనసాగించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే సంఘం ప్రధాన లక్ష్యమని, గెజిటెడ్ అధికారుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యోగులందరూ సంఘంలో భాగస్వాములై ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారం, సంఘం బలోపేతం, సభ్యత్వ నమోదు విస్తరణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గానికి ఖమ్మం నుండి కనపర్తి వెంకటేశ్వర్లు, టీజీవో సంఘం నీకి ఇప్పటి వరకు ట్రెజరర్‌గా ఉన్న సూరంపల్లి రాంబాబు నీ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా రాష్ట్ర కార్యవ ర్గశీలోకి ప్రతిప్రదించడం జరిగింది. జిల్లా కోశాధి, కారిగా గంగవరపు నరేందర్ ని సభ్యులు అంద రూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ జిల్లా కార్యవర్గ సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాలు: 2027 డైరీలు, క్యాలెండర్లు: రాబోయే సంవత్సరానికి సంఘం తరఫున డైరీలు, క్యాలెండర్ల తయారీ, రూపకల్పన, పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర స్థాయిలో ఖమ్మం జిల్లా ఉద్యోగుల సమస్యలను సమర్థవంతంగా ప్రాతినిధ్యం వహిస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కేంద్ర సంఘం కార్యాలయ భవన నిర్మాణం: హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో కేంద్ర సంఘం కార్యాలయ భవన నిర్మాణం కోసం కేటాయించిన భూములు, స్థలాలు, నిర్మాణ పనుల పురోగతిపై చర్చించారు. సంఘం సమగ్రత, ఐక్యత: సంఘం ఆశయాలు, నియమ నిబంధనలు, క్రమశిక్షణకు అనుగుణంగా ప్రతి సభ్యుడు వ్యవహరించాలని, సంఘం సమగ్రతకు, ఐక్యతకు విరుద్ధమైన కార్యకలాపాల కు దూరంగా ఉండాలని చర్చించారు. 2026 సభ్యత్వ నమోదు : జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు స్థితిగతులను సమీక్షించి, మరింత మంది గెజిటెడ్ అధికారులను సంఘంలో భాగస్వాములను చేయాలని నిర్ణయించారు. జిల్లా కార్యవర్గంలో కీ ఉపాధ్యక్షులుగా – కొత్త రాజు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, తెళ్లూరి శ్రీనివాసరావు ఈవో ఎస్సీ కార్పొరేషన్, గుగులోతు మోతిలాల్ డి ఈ రిగేషన్, జాయింట్ సెక్రటరీలుగా ఇంటూరి భాస్కర్ ూూ తమ్మిశెట్టి శ్రీనివాస్ జీశ్రీ ఇంజమ్ కృష్ణార్జునరావ్ జీూ నాగులపాటి శంకర్ డీఈవో, అల్లు విజయ్ జూనియర్ లెక్చరర్, , టి భరత్ కుమార్ డి ఈ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్,శ్రీమతి.జి జ్యోతి జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా ఎం ఫిరంగి డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్, రామిశెట్టి శ్రీనివాస్ ఏ ఈ ఆర్ అండ్ బి, శ్రీనివాసరావు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, పబ్లిసిటీ సెక్రటరీగా ఎన్ మాధవి జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, వి వెంకటేశ్వర్లు కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ గా అబ్దుల్ సమద్ ఏ ఈఈ, కే. కరుణాకర్ డిప్యూటీ తాసిల్దార్ జిల్లా జుజ మెంబెర్‌గా జిల్లా కమిటీలకు ఎన్నికైనారు. ఎన్నికైన సభ్యులు సంఘాన్ని మరింత బలోపేతం చేయడం, వివిధ శాఖల ఉద్యోగులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడం, సంఘ కార్యక్రమాలను విస్తృతం చేయడం లక్ష్యంగా జిల్లా కార్యవర్గంలో నూతన సభ్యులను చేర్చుకోవడం జరిగిందని. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులు సంఘ అభివృద్ధికి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని నాయకత్వం ఆకాంక్షించింది.ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, పెండింగ్ సమస్యల పరిష్కారం, పదోన్నతులు, బదిలీలు, ఆర్థిక ప్రయోజనాల సాధన వంటి అంశాల్లో సంఘం క్రియాశీలకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్ర, కేంద్ర సంఘాల మధ్య సమన్వయంతో పనిచేస్తూ గెజిటెడ్ అధికారుల సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో హౌస్ బిల్లింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ ఫోరమ్స్ అధ్యక్ష, కార్యదర్శులు, హౌస్ బిల్డింగ్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొని తమ సూచనలు, అభిప్రాయాలను తెలియజేశారు.

రాష్ట్రస్థాయి

ఉత్తమ ప్రిన్సిపాల్ కు అభినందనలు



ఖమ్మం , కెరటం న్యూస్

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందుకున్న మైనారిటీ గురుకుల పాఠశాల-2 ప్రిన్సిపల్ పి. సీతామహాలక్ష్మిని జమాతే ఇస్లామీ హింద్ మహిళా సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాలో నిర్వహించిన కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ ఖమ్మం పీఆర్ కన్వీనర్ హాజిరా సదఫ్, సౌత్ అధ్యక్షురాలు నాజియా తబస్సుం, పీఆర్ సభ్యులు జహెరా ఫాతిమా, ఫైజా ఇరం,షబానా తదితరులు ప్రిన్సిపల్ సీతామహాలక్ష్మికి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి అభినందించారు. అనంతరం హాజిరా సదఫ్ మాట్లాడుతూ.. విద్యార్థినుల కు నాణ్యమైన విద్యను అందించడం, విద్యా ప్రమాణాలను పెంపొందించడం, వారి సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం ప్రిన్సిపల్ చేసిన విశేష కృషికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపునిస్తూ ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందించడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ అవార్డు ఆమె అంకితభావానికి, నిరంతర కృషికి నిదర్శనమని పేర్కొంటూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కళాశాల ప్రిన్సిపాల్ అఖిల, బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ అనిత ఉపాధ్యాయులు, విద్యార్థినులు మరియు జమాతే ఇస్లామీ హింద్ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

బ్రెయినీ స్టార్స్ పాఠశాలో

ఘనంగా బాలల దినోత్సవం



ఖమ్మం , కెరటం న్యూస్

ఖమ్మంలోని వీడీఓస్ కాలనీ, గట్టయ్య సెంటర్‌లో ఉన్న బ్రెయినీ స్టార్స్ మాంటిస్సోరి పాఠశాలో నవంబర్ 14న బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ కార్యక్రమాలతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జైనుల్ పాషా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, బాలల దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకి పిల్లలంటే ఎంతో ఇష్టమని, ఆయన జన్మదినమైన నవంబర్ 14ను బాలల దినోత్సవంగా జరుపుకుం టామని తెలిపారు.పిల్లలే దేశ భవిష్యత్తు అని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, మంచి నడవడిక, సమయపాలన, కష్టపడి చదివే అలవాట్లను పెంపొందిం చుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మకత, నైతిక విలువలు, సేవాభావం వంటి లక్షణాలను అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి చిన్నారిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు ప్రోత్సాహాన్నిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించారు.

సెయింట్ థెరిస్సాలో

ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు



చింతకాని, కెరటం న్యూస్

చింతకాని మండలంలోని సెయింట్ థెరిస్సా పాఠశాలలోని నవంబర్ 14న బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ కార్యక్రమాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ బ్రదర్ స్టీఫెన్, ప్రధానోపధ్యాయు రాలు సరోజినిదేవి, కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ, బాలల దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకి పిల్లలంటే ఎంతో ఇష్టమని, ఆయన జన్మదినమైన నవంబర్ 14ను బాలల దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, మంచి నడవడిక, సమయపాలన, కష్టపడి చదివే అలవాట్లను పెంపొందిం చుకోవాల ని సూచించా రు. చదువు తో పాటు క్రీడలు, సృజనాత్మ కత, నైతిక విలువలు, సేవాభావం వంటి లక్షణాలను అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి చిన్నారిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు ప్రోత్సాహాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జోషి బర్త్‌డే వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించారు.

ఆకట్టుకున్న బ్లూడే

పాఠశాలలోని ఘనంగా బ్లూడే వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా చిన్నారులు బ్లూ డ్రెస్ లో, బ్లూ కలర్ కు ఉన్న ప్రత్యేకతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

